క్లుప్తంగా

ఉపాధ్యాయ వృత్తి మహోన్నమైంది

స్టేషన్‌ఘన్‌పూర్: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో మహోన్నతమైందని వాసవీ వనితా ప్లాటినం క్లబ్ అధ్యక్షులు గన్ను కళావతి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో వాసవీ వనితా ప్లాటినం క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, తరగతి గదిలోనే భావి భారత సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు పోకల స్వర్ణ, మంజుల, గన్ను జయలలిత, మాదారపు స్వప్న, అరుణ, అనిత, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నర్సింహులు, ఉపాధ్యాయులు యాద శ్రీనివాస్, గజ్జెల రాజు, కొండ రవి, అయిత కృష్ణమోహన్, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

సన్మానం



లింగాలఘణపురం: గురుపూజోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని గురువుగా భావించి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువాతో సన్మానించారు. నవాబుపేట రిజర్వాయర్‌లో నుంచి నీటిని విడుదల చేసేందుకు హాజరైన ఆయన సమావేశ వేదికపై గురుపూజోత్సవం సందర్భంగా అవకాశం వచ్చిందని, లెక్చరర్‌గా పని చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శాలువాతో సన్మానించారు. అందుకు ప్రతిగా ఎమ్మెల్యే కడియం విప్ ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

గురువుకు..



జనగామ: ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని విద్యా బద్ధులు నేర్పిన గురువు గాడిపల్లి సురేందర్‌రెడ్డిని పూర్వ విద్యార్థులు, జిల్లా అభివృద్ధి సమన్వయ, పరివేక్షణ (దిశ) కమిటీ సభ్యుడు బక్క శ్రీనివాస్ శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఆయన వెంట అధ్యాపకులు మంగ ఐలయ్య ఉన్నారు.

కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

జఫర్‌గఢ్: కబడ్డీ అసోసియేషన్ మండల నూతన కార్యవర్గాన్ని స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ చైర్మన్‌గా మంచాల ఎల్లయ్య, మండల అధ్యక్షుడిగా గబ్బెట శివయ్య ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా మార్క మధు, పచ్చిమట్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా కోడారి కుమారస్వామి, సహాయ కార్యదర్శులుగా చిక్కుడు అశోక్, మునిగ హరీష్, కోశాధికారిగా కోడారి నాగరాజు, అర్గనైజింగ్ సెక్రటరీ మాచర్ల రమేశ్, ప్రధాన సలహాదారులుగా కుంట రాజ్‌కుమార్, రంగరాజు సుమన్, దరిపెల్లి రాజ్‌కుమార్, మంద వంశీ, ఈశ్వర్, కూస నవీన్, కాసర్ల కిషన్, ఏడేల్లి కార్తిక్ ఎన్నికైన వారిలో ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

జనగామ రూరల్: రోడ్డుప్రమాధంలో వ్యక్తికి త్రీవ గాయాలు అయిన ఘటన శుక్రవారం మండలంలోని వడ్లకొండ పెట్రోల్ పంప్ క్రాస్ వద్ద చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్ద తండా పంచాయతీలోని భోజ్యతండాకు చెందిన గుగులోత్ శంకర్ నాయక్ ద్విచక్రవాహనంపై జనగామ నుంచి ఇంటికి వెళ్తున్న క్రమంలో అదుపు తప్పి కింద పడగా తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కాగా, స్థానికులు గుర్తించి జనగామ ఏరియా అస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

సీపీఎం సీనియర్ నాయకుడి మృతి



రాములు అంతిమయాత్రలో నాయకులు

జఫర్‌గఢ్: మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు మొగులుగాని చిన్న రాములు శుక్రవారం మృతి చెందాడు. ఆయన ఆకస్మిక మృతి పట్ల సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఆర్ సోమయ్యతో పాటు నాయకులు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. రాములు మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. అనంతరం పార్టీ శ్రేణులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఎండీ షబానా, గుండెబోయిన రాజు, ఎంపెల్లి అజయ్, కాట సుధాకర్, గంగరాజు, నక్క యాకయ్య, సుధాకర్ ఉన్నారు.



నర్మెట: ఊరేగింపులో వేంకటేశ్వర స్వామి దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యులు



జఫర్‌గఢ్: భజనకీర్తనలతో నిమజ్జనానికి గణేశుడిని తీసుకెళ్తున్న ప్రద్మశాలీలు



స్టేషన్‌ఘన్‌పూర్: నిమజ్జనం చేసేందుకు తెప్పపై వెళ్తున్న భక్తులు

గంగమ్మ ఒడికి గణనాథుడు

నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరాడు. జిల్లా కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గణేశ్ నవ రాత్రోత్సవాల ముగింపును పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు, దాతలు అన్నదానం చేశారు. మండపాల వద్ద నిర్వహించిన వేలంలో లడ్డూలను పలువురు దంపతులు దక్కించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు డప్పుచప్పుళ్లతో శోభా యాత్రగా వెళ్లి చెరువులు, కుంటల్లో గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జన ప్రదేశాల్లో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వివిధ శాఖల అధికారులు పర్యవేక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: నెల్లుట్ల చెరువులో గణేశుడి నిమజ్జనం



స్టేషన్‌ఘన్‌పూర్: పుట్టలమ్మ కుంట చెరువులో భారీ గణనాథుడిని నిమజ్జనం చేస్తున్న భక్తులు



పాలకుర్తి టౌన్: గజానన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శోభాయాత్ర



జనగామ: అంబేడ్కర్ టీం యువశక్తి వారియర్స్ నిర్వహించిన పూజలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్



దేవరుప్పుల: ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు



జనగామ: నిమజ్జనానికి వెళ్తున్న బీఎంఆర్ కాలనీ బొజ్జ గణపయ్య



జనగామ: గీతానగర్‌లో....



పాలకుర్తి టౌన్: నిమజ్జన ప్రదేశంలో వివిధ శాఖల అధికారులు



జనగామ: బాలాజీనగర్‌లో వేషధారణలో చిన్నారులు



స్టేషన్‌ఘన్‌పూర్: ఉత్సవాల్లో డ్యాన్స్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ



స్టేషన్‌ఘన్‌పూర్: నిమజ్జనంలో తహసీల్దార్



జఫర్‌గఢ్: గణపయ్యను నిమజ్జనంలో భక్తులు



దేవరుప్పుల: కామారెడ్డిగూడెంలో కుంకుమార్చన



పాలకుర్తి టౌన్: క్యాంపు కార్యాలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తదితరులు



బచ్చన్నపేట: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



జనగామ: శ్రీనగర్ కాలనీలో..



జనగామ: 8వ వార్డు గిర్నిగడ్డలో..



దేవరుప్పుల: కామారెడ్డిగూడెంలో వేలంలో లడ్డూ దక్కించుకున్న దంపతులు



కొడకండ్ల: లడ్డూ వేలం నిర్వహిస్తున్న భగత్‌సింగ్ యూత్ సభ్యులు



రఘునాథపల్లి: లడ్డూ పొందిన మధూజ కుటుంబం

రైతుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం



మాట్లాడుతున్న సోమయ్య

జఫర్‌గఢ్: రైతుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తామని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. తమ్మడపల్లి (ఐ) గ్రామంలో రైతు సంఘం మహాసభను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగ హక్కులను కాలరాస్తుందన్నారు. అనంతరం రైతు సంఘం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోనే బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులుగా గోని రాజిరెడ్డి, సుక్క బాలు, ప్రధాన కార్యదర్శిగా రడపాక ఏలియా, సహాయ కార్యదర్శులుగా భూపాల్‌రెడ్డి, వడి సత్య, కమిటీ సభ్యులుగా హరిబాబుతో పాటు తదితరులు ఎన్నికైన వారిలో ఉన్నారు.

పేదలకు ఇళ్లు అందించడమే ధ్యేయం



ఇంటి నిర్మాణ భూమి పూజలో రాజేష్‌నాయక్

కొడకండ్ల: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో సొంతింటి కలను సాకారం చేసుకొలేని గూడు లేని పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ అన్నారు. శుక్రవారం మైదంచెరువుతండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధూ, హేమాని, భాస్కర్, ఉపేందర్, హరిచందర్, రమేష్, సరియా, రాంకోటి, దేవా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఝాన్సీరెడ్డి

పాలకుర్తి టౌన్: మంచుప్పుల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో పీసీసీ ఉపాధ్యాక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులకు అమె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంచుప్పుల గ్రామం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు అడిదల సోమిరెడ్డి, కల్పగిరి యాకయ్య, కాకర్ల మహేష్,సైదులు,పాలడుగు ప్రశాంత్, శ్రీను, వక్కల వెంకన్న, మల్లేష్,దాసరి యాకయ్య, అశోక్, రవి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



పాలకుర్తి టౌన్: రాజీవ్ చౌరస్తాలో..



జనగామ రూరల్: పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు



రఘునాథపల్లిలో..

సాక్షి నెట్‌వర్క్: పేద, మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జీఎస్టీ భారాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న గొప్ప వ్యక్తి ప్రధాని నరేంద్రమోదీ అని బీజేపీ, బీజేవైఎం నాయకులు అన్నారు. పార్టీ శ్రేణులు శుక్రవారం పలు మండల కేంద్రాల్లో ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణల వలన ప్రతీ రోజు నిత్యావసర వస్తువులు వినియోగించే ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు అనంత పద్మనాభస్వామి ఉత్సవాలు

రఘునాథపల్లి: మండలంలోని ఫతేషాపూర్‌లోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో వెలిసిన అనంత పద్మనాభస్వామి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అనంత చతుర్దశి సందర్భంగా వేదపండితులు రాజేష్ భార్గవ శాస్రోక్తంగా నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పెద్ద ఎత్తున దంపతులు పాల్గొననున్నారు. ఉదయం 5 గంటలకు స్వామి వారికి అభిషేకాలు, అనంత కోటి వత్తుల దీపారాధన, రాత్రి 8 గంటల వరకు అనంత వ్రతాలు నిర్వహించనున్నట్లు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహన్ని పొందాలని నిర్వాహకులు సూచించారు.

ప్రత్యేక పూజలు

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ గ్రామంలో 9వ శతాబ్దపు ద్విభుజ వినాయక మూర్తికి శుక్రవారం గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు, లోకమంతా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. చారిత్రక సంపదకు నెలవైన ఈ గ్రామంలో రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయుల కాలం నాటి 10 గణపతి మూర్తులు ఉన్నారు.

రేపు సోమేశ్వర ఆలయం మూసివేత

పాలకుర్తి టౌన్: సంపూర్ణ చంద్రగ్రహనం సందర్భంగా ఈనెల 7వ తేదీన(ఆదివారం) మధ్యాహ్నం 12 నుంచి సోమవారం ఉదయం 7.30 వరకు శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింగహస్వామి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఈఓ సల్వాది మోహన్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు విషయాన్ని గమనించాలని ఈఓ పేర్కొన్నారు.

నియామకం

లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన కేమిడి వెంకటేశ్‌ను బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య శుక్రవారం ప్రకటించారు. అదేవిధంగా క్లైంకు చెందిన బండ చంద్రమౌళిని బీసీ సెల్ మండల కన్వీనర్‌గా నియమించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



చిల్పూరు: మల్కాపూర్ గ్రామానికి చెందిన కలకోల్ల కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ యశ్వంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జంగం రవి యాదవ్, నాగిడి సంపత్‌రెడ్డి సేకరించిన రూ.20 వేలను బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఎడవెల్లి మల్లారెడ్డి, పుల్యాల నారాయణరెడ్డి, వెన్నం రవీందర్‌రెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, పెనుకుల మహేందర్, చింతల కుమార్, పొన్న రాజయ్య తదీతరులు ఉన్నారు.

లంబాడీల జోలికి వస్తే ఊరుకోం

● గిరిజన సంఘాల నాయకులు



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న గిరిజన సంఘాల నాయకులు

జనగామ రూరల్: లంబాడీ తెగను కించపరుస్తూ విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్న మాజీ ఎంపీ సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లంబాడీల జోలికి వస్తే ఊరుకోమని గిరిజన సంఘం నాయకులు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్‌లో భూక్యా వాసు నాయక్, లకావత్ నరేష్ నాయక్ చందు నాయక్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ లంబాడి తెగని ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి రాజ్యాంగ హక్కులను, భారత పార్లమెంటును అవమానిస్తూ, రాజ్యాంగానికి తూట్లు పొడిచే పద్ధతులలో వ్యవహరిస్తున్న బాబురావు, వెంకట్రావులను పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మూడ్ లక్ష్మణ్‌నాయక్ అజ్మీరా స్వామి నాయక్, వాంకుడోత్ అనిత, ఉమ్మడి వరంగల్ జిల్లా లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జై సింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్, వసంత నాయక్, వెంకన్న నాయక్, వీరన్న నాయక్ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు



రోడ్డుకు మరమ్మతు చేయిస్తున్న అధికారులు

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ నుంచి కొడవటూర్ కమాన్ వరకు ఉన్న గుంతల బీటీ రోడ్డుకు ఆర్ అండ్ బీ అధికారులు శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. ఇటీవల గుంతల రోడ్డుపై వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయాల పాలయ్యారు. విషయాన్ని స్థానిక సీపీఎం నాయకులు పాదయాత్ర చేపట్టి తహసీల్దార్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ అధికారులకు విన్నవించారు. దీంతో ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టారు. తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత మరమ్మతు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

చిల్పూరు ఆలయంలో మాస కల్యాణం



మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చిల్పూరు: చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శుక్రవారం శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని సుదర్శన హోమం, స్వామివారి మాస కల్యాణం నిర్వహించారు. ఉదయం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ స్వామి వారికి మాస కల్యాణం నిర్వహించారు. ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావుల ఆధ్వర్యంలో మధుకర్‌రెడ్డి-పద్మ, లక్ష్మణ్‌రావు-ప్రభావతిలు భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటయ్య, ధర్మకర్తలు గణగోని రమేష్, గోలి రాజశేఖర్, తాళ్లపల్లి బుచ్చయ్య, చల్లా వెంకటరమణాదేవి, వీరన్న, మల్లికార్జున్, హరిశంకర్, కృష్ణ, కుర్ర వసంత పాల్గొన్నారు.